రక్త ప్రదాత...'గొట్టిపాటి శ్రీనివాసరావు'

- ఎన్టీఆర్ ట్రస్ట్‌కు 18 సార్లు రక్తదానం
- రాజమండ్రి మహానాడులో శ్రీనివాసరావుకు ట్రస్ట్ సభ్యుల అభినందనలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : దర్శి నియోజకవర్గం కురిచేడు మండలంలోని అవులమంద గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు గొట్టిపాటి శ్రీనివాసరావు రక్త ప్రదాతగా నిలిచారు. అధిక సంఖ్యలో ఎన్టీఆర్ ట్రస్ట్‌కు రక్తం ఇచ్చి యువతలో చైతన్యం నింపారు. ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా రాజమండ్రిలో జరుగుతున్న తెలుగు దేశం పార్టీ మహానాడులో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ ట్రస్ట్‌కు శనివారం మళ్లీ రక్త దానం చేశారు. దీంతో ఇప్పటికీ 18 సార్లు స్వచ్ఛందంగా రక్తం ఇచ్చినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్టు సభ్యులు గొట్టిపాటి శ్రీనివాసరావుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

తల్లిదండ్రులు పిల్లలను గ్రంథాలయాలకు పంపించాలి

విశాలాంధ్ర-టంగుటూరు : తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు పంపించి మేధావులుగా తయారు చేయాలని స్థానిక శాఖ గ్రంథాలయ గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధనరాజు అన్నారు. శనివారం వేసవి విజ్ఞాన శిబిరములో భాగంగా తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు పంపించాలని వీధులలో ర్యాలీ నిర్వహించారు. ముందుగా విద్యార్థులు పుస్తక పఠనం చేసి అనంతరం టంగుటూరు గ్రామములోని విద్యార్థులను ఆహ్వానించటానికి గ్రామ వీధులలో ర్యాలీగా పాంప్లెట్స్ పంచుతూ అక్కడక్కడ వేసవి విజ్ఞాన శిబిరము ఏర్పాటు గురించి ప్రకటించారు. అనంతరం స్పోకెన్ ఇంగ్లీష్ ఉపాధ్యాయులు నిమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్‌పై అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో మొత్తం 27మంది విద్యార్థులు పాల్గొన్న గ్రంథ పాలకులు గుమ్మడి వర్ధనరాజు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షుడిగా పొన్నూరు శ్రీనివాస్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షుడిగా ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఎంపిక చేసినట్లు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం అధ్యక్షుడు సోమేపల్లి వేంకట సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్ తెలిపారు. ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడిగా పొన్నూరు వేంకట శ్రీనివాసులు చేస్తున్న విశేషమైన సాహిత్య కృషికి గుర్తించి ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసినట్లు తెలిపారు. సాహిత్య రంగంలో విశేషమైన కృషి చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారం, గిడుగు విశిష్ట భాషా సేవా పురస్కా రాన్ని అందుకున్నారని అందుకున్నారని అన్నారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం ఉపాధ్యక్షుడుగా ఎంపిక కావడంపట్ల ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి యత్తప్ప కొండారెడ్డి, కోశాధికారి కె.వి.రమణారెడ్డి సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

సచివాలయ వ్యవస్థలో వలంటీర్లదే ప్రధాన పాత్ర

మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-పుల్లలచెరువు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థలో వాలంటీర్ల దే ప్రధానపాత్ర అని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు.సురేష్ అన్నారు. మండల కేంద్రమైన పుల్లలచెరువులో వాలంటీర్లకు వందనం, సచివాలయం 2 పరిధిలోని సుగాలి తాండాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం జరిగింది. మంత్రి సురేష్ మాట్లాడుతూ సంవత్సరకాలం తమకు అందజేసిన 50 కుటుంబాలకు సంక్షేమ పథకాలను అందరికి అందజేసిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం ద్వారా పురస్కారాలందించ డం శుభ పరిణామమన్నారు. రాష్ట్రంలో 30 లక్షలకు పైచిలుకు వాలంటీర్లు ఉన్నారని, 23,500 వరకు అవార్డులు సంపాదిం చుకుంటున్నారని సేవా వజ్ర,సేవా రత్న,సేవా మిత్ర పేరుతో నగదు తోపాటు అవార్డులు ఇస్తున్నారన్నారు. వాలంటీర్ల కృషిని గుర్తుంచుకొని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అవార్డులను ఇస్తున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, అవినీతి రహిత పాలన అందిస్తుందంటే దానికి కారణం వాలంటీర్లేనన్నారు.విపక్షనేత చంద్రబాబు వాలంటీర్ వ్యవస్థను హేళన చేశాడని అన్నారు.గతంలో ప్రభుత్వ పథకాలు రావాలంటే కష్టపడ్డా ఫలితం దక్కేది కాదని,నేడు మన ముఖ్యమంత్రి జగనన్న ప్రజల ఇంటివద్దకే పాలన తెచ్చాడని అన్నారు.వాలంటీర్ల కేటాయింపులో మహిళలకు 345 మందికి గాను 170 మంది మహిళ వాలంటీర్లు ఉండగా అందులో 30 మంది మాత్రమే హాజరయ్యారని ఆయన తెలిపారు. మండలానికి సేవా వజ్ర అవార్డు రాకపోవడం చూస్తుంటే. ఆశించిన స్థాయిలో వాలంటీర్లు పనిచేయలేదని అర్థమౌతుం దన్నారు. మనం చేసే పనిమీద చిత్తశుద్ధి, నమ్మకం ఉండా లన్నారు. ఏకాగ్రతతో పని పూర్తి చేయాలన్నారు. అవార్డుల ఎంపిక పారదర్శకంగా జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో వాలంటరీ వ్యవస్థ ఇంకా బలపడేందుకు వాలంటీర్లు తమ పనిపట్ల ఇంకా శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా మండలంలోప్రభుత్వం ఎంపిక చేసిన వాలంటీర్లకు,345 మందికిగాను 295 మందికి సేవా మిత్ర,5 మందికి సేవారత్న అవార్డు కుగాను 20వేల నగదు, బ్యాడ్జీ, సర్టిఫికెట్, సేవామిత్రకుగాను 10వేల నగదు, బ్యాడ్జీ, సర్టిఫికెట్ లను మంత్రి సురేష్ వాలంటీర్లకు అందజేశారు. ఆనంతరం సుగాలి తండాలో గడప గడపకు కార్యక్రమంలో మంత్రి సురేష్ పాల్గొన్నారు. మంత్రి సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందించే లబ్దిని వివరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సేతు మాధవన్,డీఎల్ డివో సాయికుమార్, తహసిల్దార్ దాసు, ఎంపిడివో రాజ్యలక్ష్మి, ఈవోఆర్డీ బాలునాయక్, వెలుగు ఏపీఎం వెంకటయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్ శివలక్ష్మి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ ఉడుముల. శ్రీనివాసరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ బి.వి. సుబ్బారెడ్డి, ఎంపిపి మందా లాజర్, జడ్పిటిసి వాగ్యానాయక్, వైసీపీనాయకులు కె.జానకీ రఘు, ఎల్.రాములు, వి.వెంకటేశ్వర్లు, ఎం.వాసు. కె.కాశయ్య పాల్గొన్నారు.

ఎన్టీఆర్ శతజయంతి కవితా సంచిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్‌టీఆర్ కళా పరిషత్ ఆధ్వర్యంలో యన్‌టిఆర్ శతజయంతి వేళ శత కవితా హేల అనే నూరు కవితల పుస్తకాన్ని ప్రచురించటం తన అదృష్టమని ఎన్‌టిఆర్ కళా పరిషత్ అధ్యక్షులు ఈదర హరిబాబు అన్నారు. శనివారం స్థానిక ఒంగోలు పట్టణంలోని మల్లయ్య లింగం భవనంలో ఈ పుస్తకావిష్కరణ సభ జరిగింది. యన్ టి ఆర్ పురస్కార గ్రహీత అన్న,ఏ పి ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముందుగా ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించిన ఈ సభకు అధ్యక్షత వహించిన నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే గొప్ప పుస్తకంగా ఇది నిలిచిపోతుందని అన్నారు. కార్యక్రమంలో ఆత్మీయ అతిథులుగా బెజవాడ వెంకట్రావు, తేళ్ళ అరుణ, డాక్టర్ నూనె అంకమ్మరావు,యు. వి.రత్నం , షేక్ మహబూబ్ జాన్ పాల్గొని ప్రసంగించారు.అధికసంఖ్యలో కవులు హాజరై సత్కారం అందుకున్న ఈ సభకు సింహాద్రి జ్యోతిర్మయి సంచాలకత్వం వహించారు.

చిన్నారులను ఆశీర్వదించిన ప్రముఖులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : వైయస్సార్ ఆరోగ్యశ్రీ రాష్ట్ర ప్రత్యేక అధికారి డాక్టర్ యాదల అశోక్ బాబు, జడ్పిటిసి రత్నభారతి దంపతుల కుమారుడు అభినయ్, కుమార్తె అన్విత లకు నూతన వస్త్రాల బహుకరణ కార్యక్రమం మట్టిగుంటలో శనివారం నిర్వహించారు. మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, యువ నాయకులు బాలినేని ప్రణీత్ రెడ్డి, వైకాపా వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, మద్దిపాడు మార్కెట్ యార్డ్ చైర్మన్ మారెళ్ళ బంగారు బాబు, రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పేరాల చెన్నకేశవులుతో పాటు పలువురు నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యక్రమంలో పాల్గొని చిన్నారులు అభినయ్ అన్వితలను ఆశీర్వదించారు.

ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే అన్నా రాంబాబు

విశాలాంధ్ర-కొమరోలు : ప్రజా సంక్షేమమే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. శనివారం కొమరోలు మండలంలోని దద్దవాడ సచివాలయం పరిధిలోని దద్దవాడ, నారాయణపల్లి, గోవిందపల్లి, పొట్టిపల్లి గ్రామాలో నిర్వహించిన 115వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొన్నారు. ముందుగా దద్దవాడ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు క్రేన్ సహాయంతో భారీ గజమాలను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే అన్నాకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయా గ్రామాల పరిధిలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఎమ్మెల్యే అన్నాకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా ఆయా గ్రామాల్లోని పలు వీధుల్లోని ప్రతి గడప - గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి నాలుగేళ్ల పాలనలో అందించిన సంక్షేమ బుక్‌లను అందించి ప్రభుత్వ పథకాల లబ్ధిని వివరించడం జరిగింది. అనంతరం ఆయా వీధుల్లో స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వమని అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మహిళలకు తోడుగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, జగనన్న చేయూత, జగనన్న తోడు, వైఎస్సార్ ఆసరా వంటి మహిళలు ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలుపుతాయని తెలిపారు. అనంతరం ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఎమ్మెల్యే అన్నా రాబోయే ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపీ ముఖ్య నేతలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారదులు, సచివాలయ కన్వీనర్ పాల్గొన్నారు.

'శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ'కి రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు

డాక్టర్ చాపల వంశీకృష్ణ

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు మరియు వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాల వ్యాధులకు మెడికల్ బిల్స్ రీఇంబర్స్ మెంట్ సౌకర్యం కొరకు అత్యాధునిక సదుపాయాలతో వైద్య సేవలందిస్తున్న ఒంగోలు గుంటూరు రోడ్డులోని శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి అనుమతిని మంజూరు చేసింది. ఈ సౌకర్యం వలన లబ్ది పొందు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు అన్ని డిపార్టుమెంటుల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు మరియు వారి మీద ఆధార పడిన కుటుంబ సభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు,ఎలక్ట్రిసిటీ డిపార్ట్ మెంట్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు, ఏపిఎస్ఆర్‌టిసి డిపార్ట్ మెంట్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు,పోలీస్ డిపార్ట్ మెంట్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు,టీచర్లు, ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులు అన్ని విభాగాల రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు. దీనితో పాటు అన్ని ప్రముఖ కంపెనీల ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా శ్రీరామ్ హాస్పిటల్ లో అందుబాటులోకి రావడం జరుగుతుందని హాస్పిటల్ వైద్యులు చాపల వంశీకృష్ణ తెలిపారు. ఈ సదవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అందరూ వినియోగించుకొన వలసినదిగా కోరారు.

పశువుల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పశువుల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ జిల్లా సంయుక్త సంచాలకులు కే బేబీ రాణి సూచించారు. శనివారం చీరవానుప్పలపాడు గ్రామంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జెడిఎ బేబీ రాణి మాట్లాడుతూ గ్రామాల్లో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశు వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలన్నారు. శిబిరంలో పశువులకు అన్ని రకాల చికిత్సలతో పాటు ఉచితంగా మందులు మినరల్ మిక్చర్ దాణా అందించటం జరుగుతుందన్నారు. పశువుల బీమా పథకం, సబ్సిడీపైదాణ, వేసవిలో పశువుల యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. సబ్సిడీపై దాణా అందజేశారు. కార్యక్రమంలో పశువైద్య శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు : సెయింట్ థెరిస్సా హై స్కూల్ ఆవరణములో ఈ నెల 27,28 తేదీలలో నిర్వహించి తలపెట్టిన వాలీబాల్ పోటీలను ఒంగోలు ఎమ్మెల్యే మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి విచ్చేసిన బాలినేని శ్రీనివాసరెడ్డికి కార్యక్రమా నిర్వాహకులు పి బాలు కే కరుణ స్వాగతం పలకగా ముందుగా ఏర్పాటు చేసిన సింగరాజు వెంకట్రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వాలీబాల్ పోటీలను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ సర్వీస్ చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బాలినేని శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వాలీబాల్ పోటీలు నిర్వహించటం మంచి కార్యక్రమం అని క్రీడా కార్యక్రమాలు నిర్వహణ అభినందనీయమని ఆర్సీఎం యూత్ నిర్వాహకులను అభినందించారు.అలాగే క్రీడలకు తన సంపూర్ణ సహాయ సహకారాలు అందజేస్తానని త్వరలో క్రీడలకు సంబంధించి ఒక కార్యచరణ ఏర్పాటు చేసి క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే ఉడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి వెంకట్రావు మాట్లాడుతూ స్థానిక నీలంపాలెం ఆర్సీఎం యూత్ యువకులు పోటీలు ఏర్పాటు చేయటం అభినందనీయమని మంచి కార్యక్రమ ఏర్పాటు చేశారని భవిష్యత్తులో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని యువకులకు క్రమశిక్షణ గెలుపోటములు ద్వారా జీవితంలో మంచి చెడు తెలుసుకునేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. డాక్టర్ జాలాది మణిబాబు, కార్పొరేటర్లు చల్లా తిరుమల్ రావు, ఎండేటి రంగారావు ఈదర చిన్న తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం కాలుష్యాన్ని నియంత్రించుకుందాం

జడ్పీటీసీ సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : పర్యావరణాన్ని పరిరక్షించుకు నేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అటవీ శాఖ పర్యవేక్షణలో మొక్కలు నాటండి కాలుష్యాన్ని నివారించండి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించి పర్యావరణానికి విఘాతం కలగకుండా చెట్లను పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అటవీశాఖ అధికారులను సూచించారు. సేవ్ వాటర్, శక్తివంతమైన వనరులను, ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ కవర్లను ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలను సుస్థిరమైన ఆహార పదార్థాలను, వ్యర్థాలను ఆరోగ్యకరమైన జీవనశైలను అలవర్చుకోవాలని వారు చూసించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాతపూడి సుకుమార్, మాజీ జెడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులను గుర్తించాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర - ఒంగోలు బ్యూరో : క్షేత్రస్థాయిలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ.యస్.దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ప్రకాశం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సీ లబ్ధిదారుల ప్రకృతి వ్యవసాయంపై కన్వర్జెన్సీ మీటింగ్‌ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జడ్పిఎన్ఎఫ్ (జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్)లో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. జిల్లాలో 828 మంది ఎస్సీ రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని రైతు సాధికారిక సంస్థ నుంచి ఎస్సీ కార్పొరేషన్ వీసీ ఎండికి లబ్ధిదారుల జాబితాను అందజేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఎస్సీ రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారా లేదా అనేది పరిశీలన చేయాలన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులకు సంబంధించి ఒక్కొక్కరికి పదివేల రూపాయలు చొప్పున ప్రభుత్వం 82 లక్షల 80 వేల రూపాయల సహాయాన్ని మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని నిజమైన ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్సీ లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు, డీపీఎం, ఆగ్రోస్, సీడ్ కార్పొరేషన్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పర్యటించి నిజమైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి అర్జున్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, జీఎం ఆగ్రోస్, జీఎం సీడ్ కార్పొరేషన్ పాల్గొన్నారు.

కనిగిరిలో గాలివాన బీభత్సం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరిలో శనివారం సాయంకాలం గాలివాన బీభత్సంతో జనాలు బెంబేలెత్తారు. అరగంట పాటు భారీ వర్షంతో పాటు ఈదురు గాలులు వీసాయి. కనిగిరి నార్లపాటి వీధిలోని విద్యుత్ స్తంభం పామూరు బస్టాండ్‌లో చెట్లు పడిపోయాయి. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఉదయం ఉక్కపోత, ఎండ తాటికి ప్రజలు అవస్థలు పడ్డ సాయంకాలము వాతావరణం చల్లబడటంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. భారీ వర్షంతో మురుగునీరు రోడ్లపై చేరి ట్రాఫిక్కు కొంతమేర అంతరాయం కలిగింది.

నేడు ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఈ నెల 28న స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగో విడత ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కేవీఎల్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో షుగర్ బీపీ వ్యాధులకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించడం జరుగుతుందన్నారు. పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పారిశుధ్యంపై అలసత్వం వద్దు

విశాలాంధ్ర-కనిగిరి : పారిశుద్ద్యంపై అలసత్వం వహిస్తే ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం పట్టణంలోని 11వ దేవాంగనగర్‌లో మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పర్యటించారు. కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఖాళీ ప్రదేశాల్లో చిల్ల చెట్లు ఎక్కువగా పెరిగి ఉండటంతో ప్రజలు బహిరంగ మల విసర్జన వలన దాని నుండి వైరస్‌లు బ్యాక్టీరియాలు పరిసరాల్లో వ్యాప్తిస్తాయి. వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సెక్రెటరీ కాశీరాజు, ఏమినీటీస్ సెక్రటరీ శంశీర్ మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యపురి ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో శ్రీ కోదండరామస్వామి సీతా లక్ష్మణ ఆంజనేయ అనంతస్వామి దేవతలకు నిర్మించిన శ్రీ అయోధ్యపురి నుండి తీసుకొస్తున్న ఉత్సవ విగ్రహాలను శుక్రవారం రాత్రి కనులపండుగగా ఊరేగించారు. జ్యోతి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ద్వారా సర్వదోషాలు తొలగి విశిష్ట ఫలప్రదమకై నిర్వహిస్తున్న గొప్ప సంకల్పం దీక్షలో గ్రామస్తులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ పూజా కార్యక్రమంలో అయోధ్య నగర ప్రముఖులు, దైవాజ్ఞులు మరియు అఖిల భారత హిందు మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి కమలేష్‌దాస్ మహరాజ్, హిందు మహాసభ తెలంగాణ అధ్యక్షులు రాందాస్ మహరాజ్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ ఊరేగింపులో సర్పంచి ముత్యాల భారతి నారాయణరెడ్డి, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శనివారం మండలంలోని ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆర్ట్స్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ కేఎల్ స్వరూప్ మృతి

- ఎంతోమంది క్రీడాకారుల్లో స్ఫూర్తినింపిన స్వరూప్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మారుమూల గ్రామంలో పుట్టి, క్రీడల పట్ల అమితాశక్తిని కనపరచడమే కాకుండా దివరాత్రులు క్రీడల కోసం సాధన చేసి వ్యాయామ అధ్యాపకుడిగా వేలమంది విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని నింపిన డాక్టర్ స్వరూప్ ఇక లేరు అనే వార్త క్రీడాకారులకు, క్రీడాభిమానులను తీవ్ర దిగ్భ్రాంతనికి గురిచేసింది. బాపట్ల ఆర్ట్స్ అండ్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్, వ్యాయామ అధ్యాపకులు, డాక్టర్ స్వరూప్ శనివారం అకాల మరణం బాపట్ల క్రీడాలోకానికి తీరని లోటని పలువురు అభిప్రాయపడ్డారు.

మార్కాపురం చేరుకున్న గ్రంథాలయ ఉపాధ్యాయుని బైక్ యాత్ర

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల ఉచ్చు నుంచి విద్యార్థులు బయట పడాలని, పుస్తక పఠనం వైపు దృష్టి సారించాలని ఓ ఉపాధ్యాయుడు వినూత్నంగా రాష్ట్రవ్యాప్తంగా మండుటెండల్లో బైక్ యాత్రకు శ్రీకారం చుట్టారు. ప్రకాశం జిల్లా కొండెపి మండలం జాళ్ళపాలెంలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న మంచికంటి వెంకటేశ్వర్‌రెడ్డి రచయితగా, కవిగా, సామాజిక సేవా కార్యకర్తగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారు. పేద పిల్లల కోసం ఒక భవనాన్ని నిర్మించి, యువతకు ఉపయోగపడేలా పుస్తకాలు సమీకరించి అందుబాటులో ఉంచారు. అయితే ప్రస్తుతం విద్యార్థులు సోషల్ మీడియా మోజులో పడి పుస్తకాలు చదవడం విస్మరిస్తున్న నేపథ్యంలో వారిని పుస్తక పఠనం వైపు మళ్ళించేలా ప్రచారానికి పూనుకున్నారు. వేసవికాలం అయినప్పటికీ ఈ నెల 19ఒంగోలులో జిల్లా కలెక్టర్ జండా ఊపి ప్రారంభించగా తన యాత్రను కొనసాగిస్తున్నారు .ఇందులో భాగంగా మార్కాపురం చేరుకున్న ఆయన విద్యార్థుల్లో పుస్తక పఠనాసక్తిని పెంపొందించేలా కార్యక్రమాలు అమలు చేసేందుకు చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక దశలో మాతృభాషలో విద్యాబోధన జరిగినప్పుడు, ఆ తర్వాత ఏ భాషలోనైనా చదువుకునే సామర్థ్యం అలవడుతుందని తెలిపారు. మార్కాపురంలో వద్దుల రవి శేఖర్ ఆనంద్‌బాబు సోషల్ టీచర్ రవిశేఖర్ మార్కాపురానికి స్వాగతం పలికారు. అనంతరం సాహిత్య అభిమానులతో చర్చ గోష్టి జరిగింది. విద్యార్థుల పట్ల సమాజం పట్ల వెంకటేశ్వర్‌రెడ్డి తపనను పలువురు ఉపాధ్యాయులు సాహితీవేత్తలు అభినందించారు.

బహిరంగ ప్రకటన

మాక్లయింటు అయిన బజాజ్ ఫైనాన్స్ లి. ఒంగోలు బ్రాంచ్ వారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, మాక్లయింటు వద్దకు ప్రకాశంజిల్లా, రాచర్ల(మం), కొత్తపల్లె గ్రామ కాపురస్తులు రెడ్డి లక్ష్మీపతి గారి కోటిరెడ్డి. S/o. చిన్న వెంకట రెడ్డి గారు ది.15-02-2021న విక్రయ దస్తావేజు నెం.1171/2021 యస్.ఆర్.ఓ. గిద్దలూరు ద్వారా కొనుగోలు చేసి సర్వ హక్కులతో అనుభవించుచూ ఋణముకొరకు నాక్లయిం టును సంప్రదించియున్నారు. సదరు ఆస్తి ముత్తుముల భాస్కరరెడ్డి గారికి వారి పూర్వార్జితముగా సంక్రమించినదని సదరు ఆస్తికి ఎటువంటి లింకు డాక్యుమెంట్లు లేవని మరియు సదరు ఆస్తిపై ఇంటిపన్ను రీత్యా ఉన్న డోర్.నెంబరు మరియు అసిస్మెంట్ నెంబరు మరియు దస్తావేజు రీత్యా ఉన్న అసిస్మెంట్ నెం. మరియు డోర్ నెంబరు వేరు వేరుగా ఉన్నవని అట్టి ఆస్తిని పై దస్తావేజు రీత్యా కోటిరెడ్డి గారు కొనుగోలు చేసి సర్వ హక్కులతో అనుభవించుచున్నానని చెప్పి ఋణము కొరకు నాక్లయింటును సంప్రదించి యున్నందున ఎవరికైనా పెద్యాలు ఆస్తిపై గాని మరియు పొందబోవు ఋణంపై గాని ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజులలోపు వ్రాతపూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయ వలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించబడును మరియు గడువు అనంతరము వచ్చు ఆక్షేపణలు, వగైరాలు మాక్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు: ప్రకాశం డి॥, మార్కాపురం రి.డి॥, గిద్దలూరు సబ్.డి॥ & (మం), గిద్దలూరు నగర పంచాయితీ లోని గిద్దలూరు గ్రామము సర్వే నెం.742/ఏ నగర పంచాయితీవారు ఇంటి పన్ను ప్రకారం డోర్.నెం.8-17-170/2ఏ, అసిస్మెంట్ నెం. 1148013533, పాత డోర్.నెం.8-17-170/2, పాత అసిస్మెంట్ నెం.11480 10972 లో చ.గ.249.375లు భాగీ స్థలమునకు హద్దులు. తూర్పు: గిద్దలూరు-రాచర్ల ఆర్.& బి రోడ్డు, దక్షిణం: కొప్పు సుబ్బరాయుడు వగైరాల మిద్దెలు, పడమర: పిడతల రామభూపాల్ రెడ్డి గారి ఇల్లు, ఉత్తరం: పిడతల బాల శ్రీనివాసరెడ్డిగారి స్థలం. యీ హద్దులకు లోనైన తూర్పు పడమర ఉత్తర దిశలో అ.83-3లు, దక్షిణ దిశలో అ.83లు, ఉత్తర దక్షిణం అ.27లు వెరశి చ.గ.249.375లు. వైశాల్యంగల స్థలం మాత్రమే.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, డోర్.నెం.54-15-13, మధు టవర్స్, ఫ్లాట్ నెం. ఎఫ్.ఎఫ్.2, భారతీ నగర్, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, ఐ.సి.ఐ.సి.ఐ బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-8. సెల్: 9949533987
విజయవాడ. తేది: 27-03-2023

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర-పీసీపల్లి : బాల్య వివాహాలు జరిపించడం చట్టరీత్యా నేరమని పీసీపల్లి ఐసిడిఎస్ సూపర్వైజర్ జరీనా అన్నారు. శనివారం పెద అలవలపాడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడి టీచర్లకు చైల్డ్ మ్యారేజ్‌పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. జరీనా మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయటం వలన ఆడపిల్లల చదువులు మధ్యలోనే ఆగిపోయే ప్రమాదం ఉందని మానసిక శారీరక సమస్యలు తలెత్తుతాయని పోషకాహారం కొరత ఏర్పడి రక్తహీనత సమస్యలు తలెత్తుతాయని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో ప్రతి ఒక్కరికి పోషకాహారంతో కూడిన న్యూట్రిసియన్ ఆహారం అందించాలని గర్భిణీ స్త్రీలు పసిపిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జరీనాతో పాటు పెద అలవలపాడు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో మద్దిశెట్టి శ్రీధర్

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామానికి చెందిన ముండ్లమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరెడ్డి మేనమామ కుమ్మిత కోటిరెడ్డి సుబ్బుల దంపతుల కుమారుడు కుమ్మిత నారాయణరెడ్డి, వెంకట శ్రీ లక్ష్మీల వివాహ కార్యక్రమానికి దర్శి ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు దర్శి వైఎస్ఆర్సిపి నాయకులు మద్దిశెట్టి శ్రీధర్ హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానంద రెడ్డి, ముండ్లమూరు సొసైటీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర రెడ్డి, మండల వైసిపి యువ నాయకులు బిజ్జం వెంకట సుబ్బారెడ్డి, పసుపుగల్లు సొసైటీ అధ్యక్షులు కుమ్మిత వెంకటరెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు మొదుల్ల వెంకటసుబ్బారెడ్డి, ముళ్ళమూరు మాజీ సొసైటీ అధ్యక్షులు బద్రి వెంకటసుబ్బారెడ్డి, అన్నపురెడ్డి బిక్షాల్ రెడ్డి, వైసిపి జిల్లా కార్యదర్శి తాళ్ల ఇంద్రసేనారెడ్డి, పసుపుగల్లు సర్పంచి వరగాని బాలసుందర్రావు, ఉల్లగల్లు సర్పంచ్ జన మాల నాగేంద్రం పిచ్చయ్య, పసుపు గల్లు సొసైటీ డైరెక్టర్ జిల్లెలమూడి శివయ్య, గోపనబోయిన పిలుపు రాజు, తదితరులు పాల్గొన్నారు.

మహానాడులో పామూరు టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాజమహేంద్రవరంలో శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమైన మహానాడుకు మండలం నుండి అధిక సంఖ్యలో ప్రతినిధులుగా హాజరయ్యారు. ఒంగోలు పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి యారవ ప్రసాద్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, గుంటుపల్లి శ్రీనివాసులు, ఇల్లూరి కోదండరామిరెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు (పెట్రోల్ బంకు), గుంటుపల్లి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో జడ్పీ చైర్మన్

విశాలాంధ్ర-తాళ్లూరు : ప్రకాశం జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ శనివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మండలంలోని అయ్యలపాలెం గ్రామంలో వైసీపీ కార్యకర్త వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఆమె విటలాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కోట వెంకటేశ్వర రెడ్డి కుమార్తె వివాహ మహొత్సవంలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. అనంతరం గ్రామ, మండల నాయకులు, కార్యకర్తలను పేరుపేరునా పిలిచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు ,ఆయా గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడులో తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-తాళ్లూరు : రాజమండ్రిలో శనివారం నుండి ప్రారంభమైన మహానాడు కార్యక్రమానికి తాళ్లూరు తెలుగు తమ్ముళ్లు పాల్గొన్నారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ కార్యదర్శి ఎస్.కె పెద్ద కాలేశావలి (బడే), తాళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, అధినాయకుల్ని కలిసి ఆనందోత్సవాలతో తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడులో తమ వంతు బాధ్యతను నిర్వర్తించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక రమేష్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు రాచకొండ వెంకట్రావు, పాశం సూరిబాబు, యువ నాయకులు వల్లపనేని మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యమని మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి అన్నారు. రెండవ రోజు శనివారం మండలంలోని రేగుమానుపల్లి పంచాయతీలో గల కృష్ణారెడ్డిపల్లి బీసీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే మాట్లాడారు. కుల మత వర్గ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందినీయుడని రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని మరల ఆశీర్వదించాలని కోరారు. గడపగడపకు తిరుగుతూ ప్రభుత్వ పథకాలనుతున్నయా లేదని అడిగి తెలుసుకున్నారు. అందరు బాగున్నారా అని ఆప్యాయతంగా పలకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తెచ్చినట్లయితే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గడపగడపకు వచ్చిన ఎమ్మెల్యేను గ్రామస్తులు పూలమాలలు వేసి సాధారణంగా స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి ఆశీర్వదించారు. సంక్షేమ పథకాల కరపత్రాలను ఇంటి యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణ, జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు, మండల వైకాపా కన్వీనర్ మోర శంకర్‌రెడ్డి, నాయకులు కామసాని వెంకటేశ్వరరెడ్డి, సిహెచ్ కోటేశ్వరరావు సర్పంచ్ వెంకటేశ్వర్లు ఎంపీటీసీ సభ్యురాలు చిన్నమ్మి వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కాకర్ల గృహప్రవేశంలో జడ్పీటీసీ గుంటక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని గుడిపాటిపల్లి గ్రామంలో వెలిగండ్ల సింగిల్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశానికి జిల్లా జడ్పిటిసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, మండల అధికారి తాతపూడి సుకుమార్, గుడిపాటిపల్లి సర్పంచ్ దంపతులు కటికల వెంకటరత్నం,రిథ్య, మండల సచివాలయ కన్వీనర్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోల్లా సుబ్రమణ్యం, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, జాల్లపాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి పందువ సర్పంచ్ మల్లెల మహేష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్, బీసీ సెల్ అధ్యక్షులు ఏలిక రమణయ్య, ఎంపీటీసీ పాపబత్తిన నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి గంజి రవీంద్రారెడ్డి, నాని, సేవాదళ్ అధ్యక్షులు నల్లబోతుల చెన్న కృష్ణయ్య,గిద్ద బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది మండల స్థాయి అధికారులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అనాదినా భూములకు అసైన్మెంట్ కమిటీలో దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాలలో ఎస్సీ ఎస్టీలు భూమి లేని నిరుపేదలు అనాధీన భూములను సాగు చేసుకుంటున్నావారు అసైన్మెంట్ కమిటీకి దరఖాస్తు చేసుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ జి పుల్లారెడ్డి అన్నారు. స్థానిక వైకెపి కార్యాలయంలో శనివారం భూమి లేని నిరుపేదలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ భూమిలేని నిరుపేద రైతులు వ్యవసాయ అభివృద్ధి పథకాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రభుత్వం రీసర్వే ద్వారా భూములు కొలతలు వేస్తున్నారని, భూములు గల యజమానులు మీ దగ్గర ఉన్న సమాచారం తీసుకొని పొలాల దగ్గరికి వెళ్లి సర్వే చేయించుకోవాలన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఏరియా కోఆర్డినేటర్ గోపన బోయిన వెంకటరావు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసిందని, ఆ రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు, రాయితీపై ఎరువులు అందిస్తుందని, ఇలాంటి పథకాలను అర్హత గల ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు.

మాధవరం వైసీపీ నాయకులు చిన్న ఆంజనేయరెడ్డి మృతి



విశాలాంధ్ర-తాళ్లూరు : మాధవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు నుసుం చిన్న ఆంజనేయరెడ్డి శనివారం ఆకస్మికంగా మృతి చెందారు. గ్రామంలో తిరుగులేని వైసీపీ నాయకునిగా, ప్రజల మనిషిగా పేరు ఉన్న చిన్న ఆంజనేయరెడ్డి మృతి పట్ల గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు ఉన్నాయి. చిన ఆంజనేయరెడ్డి మృతి చెందిన సమాచారం అందుకుని దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ చరవాణి ద్వారా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తాళ్లూరు మండల వైసిపి ఇన్చార్జ్ మద్దిశెట్టి రవీంద్ర, జడ్పిటిసి మారం వెంకట్‌రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, చిన ఆంజనేయరెడ్డి పార్థివ దేహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్‌రెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-త్రిపురాంతకం : రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కేశినేనిపల్లి దూపాడు మధ్య శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఈ రోడ్డు ప్రమాదంలో కానాదిబట్ల షణ్ముఖ శ్రీరామ్ (27) మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాత గుంటూరు పట్టాభిపురానికి చెందిన శ్రీరామ్, అతని బంధువు సురేంద్ర స్కూటీ బడుగాకు తీసుకొని శ్రీశైలం బయలుదేరారు. త్రిపురాంతకం మండలం కేశినేనిపల్లి సమీపంలోకి వచ్చేసరికి త్రిపురాంతకం వైపు వెళ్తున్న ట్రాక్టర్ వీరి ద్వీచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో శ్రీరామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అతనితో వున్న సురేంద్రకు స్వల్ప గాయాలు అయ్యాయి. వీరి ఇరువురిని హైవే అంబులెన్స్ సహాయంతో మార్కాపురం వైద్య శాలకు తరలించారు. అయితే శ్రీరామ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వైద్యం అందుతున్న క్రమంలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సురేంద్ర ఇచ్చిన పిర్యాదు మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ వెంకట సైదులు తెలిపారు.

'పేస్'లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక పేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ మొదటి గ్రాడ్యుయేషన్ డేని శనివారం కళాశాల క్యాంపస్‌లో జరుపుకుంది. గ్రాడ్యుయేషన్ డే వేడుకలో ప్రముఖులు డాక్టర్ కె. హేమచంద్రారెడ్డి, కాకినాడ జెఎన్‌టియు డైరెక్టర్ డాక్టర్ కెవిజిఎస్ మురళీకృష్ణ, కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కె మూర్తి, ఎగ్జామినేషన్ కంట్రోలర్ బాబు, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ రూప అక్కేష్, రమణబాబు మరియు వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు. పరీక్షా నియంత్రణాధికారి జి.ఇ.బాబు అతిథులు, ఆహ్వానితులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, పట్టభద్రులందరికీ స్వాగతం పలికారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ అతిథులకు పుష్పగుచ్ఛాలు, పూలమాల, జ్ఞాపికలతో సత్కరించి సభకు పరిచయం చేశారు. డాక్టర్ కె. హేమ చంద్రారెడ్డి గ్రాడ్యుయేషన్ డేని ప్రారంభించి గ్రాడ్యుయేట్‌లను అభినందించారు. యువ ఇంజనీర్లు సరైన కెరీర్‌ను ఎంచుకొనుటకు అవసరమైన నైపుణ్య అభివృద్ధి ప్రఖ్యాత సంస్థలతో ఒప్పందములు కుదుర్చుకొనుట ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని గ్రాడ్యుయేట్లందరికీ ఉచిత ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం అందిస్తుందని తెలియజేశారు. యువ ఇంజనీర్ల నైపుణ్య అభివృద్ధి కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చొరవను ఆయన కొనియాడారు. విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల నిబద్ధత విలువను కాకినాడ అకడమిక్ ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ మురళీ కృష్ణ నొక్కి చెప్పారు. కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఐటి, మెకానికల్, ఆటోమొబైల్, సివిల్, అలాగే మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ సహా వివిధ శాఖలకు చెందిన 900 మంది బి. టెక్ మరియు ఎం. టెక్ విద్యార్థులకు ముఖ్య అతిథి డిగ్రీలు మరియు సర్టిఫికెట్లను అందజేశారు. కాలేజ్ ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా, 33 ప్రసిద్ధ సంస్థలలో అర్హత కలిగిన గ్రాడ్యుయేట్లలో 90% మంది ఉన్నత ఉద్యోగాలను సాధించినట్లు ప్లేస్ మెంట్ అండ్ ట్రైనింగ్ డీన్ శ్రీమతి రూప అక్కేష్ తెలియజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జివికె మూర్తి గారు వేడుకల ముగింపులో అతిథులకు కృతజ్ఞతలు తెలిపి డిగ్రీలు పొందిన విద్యార్థులు అందరూ తాము సముపార్జించిన నైపుణ్యాలను దేశోన్నతికి వినియోగించాలని పిలుపునిచ్చారు.

బ్రహ్మోత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర - శింగరాయకొండ : స్థానిక వరాహలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శనివారం దేవస్థాన ప్రాంగణంలో గోడపత్రికను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈనెల 30వతేదీ నుండి జూన్ 30వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు దేవస్థానం చైర్మన్ పామర్తి మాధవరావు తెలిపారు. సాంప్ర దాయబద్ధంగా భక్తులకు ఎటువంటి అసౌ కర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. 30న అంకురార్పణ, 31న చంద్రప్రభవాహనం 1న సూర్య ప్రభ,హంసవాహనం, 2నశేషవాహనం, 3వతేదీన హనుమంతసేవ, 4వతేదీన మోహనిఉత్సవం, గరుడ సేవ, 5న వసంతోత్సవం, గజోత్సవం, 6న కళ్యాణం, రథోత్సవం 7న గుర్రపు వాహనం, 8న లక్ష్మీ సంవాద ఉత్సవం,9నపుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్రహ్మోత్సవాల వివరాలు తెలిపే కరపత్రాన్ని శనివారం చైర్మన్ మాధవరావు, ఇవో కృష్ణవేణి, దేవస్థాన ప్రధాన పూజారులు, కమిటీ సభ్యులు ఆవిష్కరించారు.

ఆధునీకరించిన కార్యాలయాలు ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరం, డిప్యూటీ తహ సిల్దార్ కార్యాలయాలను సకల వసతులతో ఆధునీకరించారు. వాటిని చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునికత సంతరించుకున్న కార్యాలయాలు అందుబాటులోకి రావడం సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల వైసీపీ ఇంఛార్జి కరణం వెంకటేష్, ఆర్‌డీఓ సరోజినీ, ఎంపీడీఓ నేతాజీ, ఎంఆర్ఓ ప్రభాకర రావు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, ఆర్‌బీకే చైర్మన్ కావూరి రమణారెడ్డి పాల్గొన్నారు.

బ్లడ్ క్యాన్సర్‌పై అందరికీ అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-ఒంగోలు : బ్లడ్ క్యాన్సర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, బ్లడ్ కాన్సర్‌ను పూర్తిస్థాయిలో చికిత్స చేయగలిగే వైద్యం ఇప్పుడు అందుబాటులో ఉందని, బ్లడ్ క్యాన్సర్ అంటే చావే కాదని, మరింత జీవితమని హైదరాబాద్‌లోని, సోమాజిగూడాకు చెందిన యశోద హాస్పిటల్ సీనియర్ హెమటాలజిస్టు, బిఎంటీ వైద్యులు డాక్టర్ గణేష్ జైషేత్వార్ అన్నారు. ప్రపంచ క్యాన్సర్ మాసం పురస్కరించుకుని స్థానిక ఒంగోలు ప్రెస్‌క్లబ్‌లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. డాక్టర్ గణేష్ జైషెత్వార్ మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు, 'బ్లడ్ క్యాన్సర్‌లు పూర్తిగా నయం కావడమే కాకుండా ఆ తర్వాత రోగులకు కూడా' అనే విషయాన్ని నొక్కి చెప్పేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. చికిత్స విజయవంతమైతే సాధారణ వ్యక్తిలాగానే సంతోషమైన నిండు జీవితాన్ని గడపవచ్చన్నారు. సర్వైవర్స్ మీట్ బ్లడ్ క్యాన్సర్ బారిన పడిన వారిని ముందుకు రావడానికి మరియు ఆదుకోవడానికి ప్రజలను ప్రోత్సహించడం లక్ష్యంగా ఉంది. అని సీనియర్ హెమటాలజిస్ట్ బిఎంటీ స్పెషలిస్ట్ డాక్టర్ గణేష్ జైషేత్వార్ అన్నారు. బ్లడ్ క్యాన్సర్ ను హెమటోలాజిక్ క్యాన్సర్ అని కూడా పిలుస్తారన్నారు. వాస్తవానికి, ఈ చికిత్సలు గత కొన్ని దశాబ్దాలుగా ఈ చికిత్సలు ఇప్పుడు మరింత ప్రభావవంతంగా, తక్కువ విషపూరిత మైనవిగా మారాయన్నారు. దీనికి సిఎఆర్-టీ కణాలు వంటి తాజా ఇమ్యునో థెరపీలు జోడించబడ్డాయి, ఇది ఒక విధంగా రక్త క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా శస్త్రచికిత్స సమ్మె లాంటిదన్నారు. ఈ టార్గెటెడ్ థెరపీలు ఈ ఇమ్యునోథెరపీల ద్వారా పొరుగు ఆరోగ్యకరమైన కణాలను ప్రభావితం చేయకుండా రక్త క్యాన్సర్ కణాలను ఎంపిక చేసి చంపుతాయని, తద్వారా కొన్ని రకాల రక్త క్యాన్సర్‌లకు వ్యతిరేకంగా మరింత విజయం సాధించడంతో విషపూరితం తగ్గుతుంది. ఎముక మజ్జ మార్పిడి అద్భుతమైన మెరుగుదలలను చూసిందన్నారు.

పండ్ల తోటల్లో బోరాన్ లోపంతో తీవ్ర నష్టం

విశాలాంధ్ర-తాళ్లూరు : పండ్ల తోటల్లో బోరాన్ లోపం వల్ల రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని మండల వ్యవసాయ అధికారి బి. ప్రసాద్‌రావు అన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం ఆయన దోసకాయలపాడు, తోట వెంగన్నపాలెం గ్రామాలలో పర్యటించి పండ్ల తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పండ్ల తోటల పెంపక రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పండ్ల మొక్కల్లో బోరాన్ లోపం వల్ల కాయలు, పండ్లు రాలిపోతూ ఉంటాయని దీనివల్ల దిగుబడి తగ్గుతుందని ఆయన తెలిపారు. బోరాన్ లోపం సంభవించినప్పుడు పూల స్వభావం పూలు చిన్నవై లోపలకు ముడుచుకోవడమే కాక కొన్నిచోట్ల పలుచగా, కొన్నిచోట్ల దళసరిగా తయారవుతాయని, ఆకులలో పూలలో రింగు ఆకారంలో ఏర్పడి ఆకుల వద్ద రాగి రింగులు ఏర్పడతాయని అప్పుడే ఏర్పడే చిన్న కాయలు, పండ్లు రాలిపోతూ ఉంటాయని ఎదుగుదల లోపిస్తుందని ఆయన సూచించారు. ఈ లక్షణాలు ఉన్నట్లయితే రైతులు దానిని బోరాన్ లోపంగా గుర్తించి లీటరు నీటిలో 1.5 గ్రాముల బోరాక్స్ ను కలిపి వారానికి రెండుసార్లు పిచికారి చేయాలని ఆయన తెలిపారు. ఈ నివారణ చర్యలను పాటించినట్లయితే బోరాన్ లోపాలను సవరించి పండ్లు రాలకుండా దిగుబడి పెంచే విధంగా తోడ్పాటు అందిస్తుందని ఆయన సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు భార్గవి పాల్గొన్నారు.

మోదీ మూఢనమ్మకాలకు నిలయం

- ఏపీ హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-ఒంగోలు :
ప్రధాన మంత్రి మూఢనమ్మకాలకు నిలయంగా మారారని ఎపి హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.సమాజం అభివృద్ధి చెందాలంటే ప్రజలలో శాస్త్రీయ ఆలోచనలు బలంగా ఉండాలన్నారు.అలా ఉండాలంటే చిన్నప్పటినుండి విద్యార్థులకు శాస్త్రీయ విద్యను అందించాలన్నారు. కానీ అలాజరగటం లేదు .అంతేకాదు ప్రభుత్వంలోని వారుకూడా శాస్త్రీయదృక్పధంతో ఉండాల న్నారు. లౌకిక వాదాన్ని కాపాడుతామని ప్రమాణముచేసిన ప్రధాన మంత్రి రెపు కొత్తపార్లమెంటు భవనాన్ని ఆదివారం ముహూర్తంతో, వేదమంత్రాలతో ప్రారంభం చెయ్యాలను కోవటం సిగ్గుచేటయినవిషయం. నాయకులే ఇలాఉంటే ప్రజలు ఇంకా ఎలాఉంటారని ప్రశ్నించారు. 1955లో నాగార్జునసాగర్ డాం శంఖుస్థాపన సమయంలో అప్పటి ప్రధాని నెహ్రూ పూజలు, ముహూర్తాలు టెంకాయలు, బ్రాహ్మడు లెకుండా, ఒక దీపం వెలిగించి ఈ అధునిక దేవాలయాన్ని జాతికి అంకితం చేస్తున్నానని చెప్పారన్నారు. 1962 లో మనదేశంలోని జ్యోతిష్కులు అష్టగ్రహ కూటమి ఏర్పడిందని, అందువలన దేశంలో చాలా అరిష్టాలు జరుగుతాయని ప్రకటించారన్నారు. నెహ్రూ శాస్త్రీయవాది కనుక, అదంతా అబద్ధము, ఏమీకాదు, నమ్మవద్దు అని చెప్పాడు, ఏమికాలేదు. ప్రధాని అయినవాడు అందరికి ఆదర్శంగా అలా ఉండాలన్నారు. ప్రధాని ఈమధ్య తెలంగాణ వచ్చినపుడు, తను మూఢ నమ్మకాలను నమ్మనని, కెసిఆర్ మూఢ నమ్మకాలను నమ్ముతాడన్నారు.

అట్టహాసంగా ఎండ్లూరి చిట్టిబాబు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా చైర్మన్ ఎండ్లూరి చిట్టిబాబు జన్మదిన వేడుకలు శనివారం అట్టహాసంగా జరిగాయి. ప్రగతి భవనంలోని బిసీ వెల్ఫేర్ కార్యాలయంలో ఫెడరేషన్ ప్రతినిధులు, గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మధ్య కేక్ కట్ చేయించి చిట్టిబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్ప గుచ్చాలతో, శాలువాలు సంఘం సభ్యులే కుడా ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, వివిధ డిపార్ట్మెంట్ అధికార, సిబ్బంది జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళ్లాలని, ఉద్యోగులకు కొండంత అండగా నిలవాలని పేర్కొన్నారు. నా ఆత్మబంధువులైన ఉద్యోగుల హక్కులకై, సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా పోరాడుతూనే ఉంటానని చిట్టిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కె.ప్రభాకర్రావు, ఏవీవీ సత్యనారాయణ, సాలేం రాజు, ఎస్కె కాలీషా, భరత్, శ్రీ వాత్సవ్, పవన్, రసూల్, మస్తాన్, వి. ఆంజనేయులు, జగదీష్, వెంకటేశ్వరరావు, వినయ్, మోజేష్, హరిబాబు, రహమతుల్లా, ఖాన్, తిరుపతయ్య, బిసీ వెల్ఫేర్ ఉద్యోగ, సిబ్బంది ఉన్నారు.

ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న పీడీసీసీ బ్యాంక్ చైర్మన్

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని అంబేద్కర్ నగర్ నందు జరిగిన బత్తుల బాలకోటమ్మ దశదినకర్మలో పీడీసీసీ బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాగులూరి రాఘవయ్య మృతి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : టిడిపి సీనియర్ నాయకులు ఉప్పుగుండూరు సొసైటీ మాజీ అధ్యక్షుడు మాగులూరి రాఘవయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన తుది శ్వాస విడిచే వరకు టిడిపిలో పనిచేశారు. ఆయన ఉప్పు గుండూరు సొసైటీ అధ్యక్షుడుగాను, పాలకేంద్రం అధ్యక్షుడు గాను, కాంట్రాక్టర్ గాను గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన పూర్తి చేశారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలియజేశారు. ఆదివారం ఉదయం ఉప్పుగుండూరు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. కావున టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అంత్యక్రియలకు కార్యక్రమంలో పాల్గొనవల సిందిగా గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు.

మాతృమూర్తికి ఘన నివాళి

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని మరపగుంట్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు నడవ బాల్బన్ తల్లి మృతి చెందటంతో కనిగిరి నియోజకవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి పార్థివ దేహాన్ని శుక్రవారం సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున రూరల్ ప్రాంతాల నుంచి పట్టణానికి విచ్చేసే పాదచారులకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నామని సమాజ్వాదీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ బాబు అన్నారు. శనివారం పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాదీ పార్టీ నాయకులు సత్యం, నీలవేని తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతకు శిక్షణ శిబిరాలు దోహదం

విశాలాంధ్ర - నిజాంపట్నం : విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతా యని నిజాంపట్నం శాఖ గ్రంథాలయ అధికారిణి ఎస్.విజయలక్ష్మి తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు చేస్, కోకో ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజ్ఞాన సముపార్జనకు గ్రంథాలయాలు దోహదపడతాయని చెప్పారు.

పోటీ పరీక్షల్లో నారాయణ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - చీరాల : తమ విద్యార్థులు పోటీ పరీక్షలలో సత్తా చాటుతూనే ఉంటారని నారాయణ కళాశాల ఏఓ చిట్టిబాబు అన్నారు. శనివారం చీరాల నారాయణ కళా శాలలో తెలంగాణ ఎంసెట్ పరీక్షల లో సత్తా చాటిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సోమిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఎంసెట్‌లో ఎంపీసీ ఇంజినీరింగ్ విభాగంలో చేతన్ 2685 ర్యాంక్, వినయ్ సాయి కళ్యాణ్ 8584 ర్యాంక్ పొందారని అన్నారు. బైపీసీ విభాగంలో రేష్మ చంద్రిక 9529ర్యాంక్, నిస్సి నిహారిక 10537 ర్యాంక్ సాధించారని అన్నారు. 10 వేల లోపు నలుగురు విద్యార్థులు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం బాలక్రిష్ణ రెడ్డి,డీన్ పిచ్చి రెడ్డి పాల్గొన్నారు.